# మానవత్వం

-అల్లూరి కమల

రాఘవయ్య మాస్టారికి ఆరోగ్యం బాగా
, హాస్పిటల్లో ఉన్నారని తెలిసింది. వెంటనే
ంకి సెలవుపెట్టి భార్య సుగుణ ఏడాది వయ
్న కొడుకుని తీసుకుని హాస్పిటల్‌కి వెళ్లాడు
్యం.

ది ప్రయివేటు ఆస్పత్రి. వివరాలు తెలుసు
మాస్టారున్న గదికి వెళ్ళేసరికి అనారోగ్యంతో
 నీరసించిపోయి మంచం మీద పడుకుని
్నరు మాస్టారు.

ఆ స్థితిలో మాస్టారుని చూసి ఏడుపొచ్చింది.
ఎన్ని పట్టుకుని "మాస్టారూ! అస్సలు జబ్బు
ి? డాక్టర్లు ఏమంటున్నారు?" ఆప్యాయంగా
గాడు.

"ఏదో గుండెలో జబ్బు అని, ఆపరేషన్ తప్ప
గత్యంతరం వేదని, ముప్ఫయివేలు అవుతుం
టున్నారు. నా దగ్గర ఇరవై వేలు మాత్రమే
్నాయి. ఇంకా పదివేలు కావాలి. అవి లేకే
్ళల్ళూ ఉండిపోయేను" అన్నారు మాస్టారు.

అంతలో సూర్యం తను తెచ్చిన పండ్లు మాస్టా
చ్చాడు. మాస్టారు పిల్లాడ్ని చూసి "నీకొడుకు
గా ముద్దొస్తున్నాడ్రా" అంటూ సుగుణ దగ్గ
్న బాబుని తీసుకుని ఆడిస్తున్నారు.

ఈలోగా సూర్యం భార్యను తీసుకుని పక్కకు
్ళి మాస్టారి గురించి చెబుతున్నాడు.

"నా చిన్నతనంలోనే మా అమ్మ చనిపోయింది.
ా నాన్న ఒక షావుకారు దగ్గర నౌకరుగా ఉండే
ారు. వాళ్లబ్బాయిని రోజూ స్కూల్‌లో దిగబెట్టి
రిగి తీసుకొస్తుండేవారు మా నాన్న. నేను కూడా
ా నాన్న వెంట వెళుతూండేవాడ్ని. అక్కడ
ల్లలు ఆనందంగా ఆటలాడుకుంటూ చదువు
ంటూ ఉంటే నాకూ అలాగే వెళ్ళాలని అనిపిం
ది. నన్ను కూడా బడిలో చేర్చమని రోజూ మా
ాన్నను అల్లరిచేసేవాడ్ని"

మా నాన్న నన్ను బుజ్జగించి "మనకంత
ృదృష్టం లేదురా" అంటూ నచ్చజెప్పేవారు.

ఒకరోజు ఆ స్కూల్లోనే పనిచేస్తున్న రాఘ
వయ్య మాస్టారు అది విని మా నాన్నను పిలిచి
"నీకు అభ్యంతరం లేకపోతే నేను నీకొడుకుని చది
విస్తాను" అన్నారు.

అందుకు మా నాన్న ఒప్పుకున్నారు.

★ ★ ★

ఆనాటినుంచి నా బాధ్యతలు తీసుకుని హాస్ట
ల్‌లో చదివించి నన్నింతవాడ్ని చేశారు.


ఈనాడు ఈ బ్రతుక్కి కారణం రాఘవయ్య
మాస్టారు.

అటువంటి మాస్టారి రుణం తీర్చుకోలేనిది.
అందుచేత బాబు కోసం సేవింగ్స్ బ్యాంక్‌లో వేసిన
ముప్ఫయి వేలులోంచి ఓ పదివేలు మాస్టారి ఆపరే
షన్‌కి సాయం చేస్తే బాగుంటుంది" అన్నాడు
సూర్యం.

ఆమె కొంతసేపు మౌనంగా ఉండి ఆలోచించి
"అంతటి ఉపకారం చేసిన మాస్టారికి ఎంతచేసినా
రుణం తీరదు. కానీ దానివల్ల బాబు భవిష్యత్తు
కొంచెం కష్టం అవుతుందేమో ఆలోచించండి"

"మన పరిస్థితీ అంతం మాత్రం. ఎంతో కష్టపడి
ఆ మాత్రం చేశాం. తీస్తే మళ్ళీ పూడ్చలేం. బాబు
భవిష్యత్తు దానిమీద ఆధారపడి ఉంది. జీవితంలోకి
ప్రథమపాదం మోపినవాడు బాబు. జీవిత చర
మాంకంలో ఉన్న మాస్టారు. బాగా ఆలోచించి
మీరు ఒక నిర్ణయం తీసుకోండి" అని సలహా
ఇచ్చింది.

ఆ మాటల్ని బట్టి ఆమెకు ఇష్టం లేదని అర్థ
మైంది.



తర్వాత మాస్టారి దగ్గరకి వెళ్ళి కష్టసుఖాలు
మాట్లాడి వెళ్ళిపోయారు. ఆ తర్వాత ఒకరోజు
హాస్పిటల్లో ఏడుపులు, కేకలతో హడావిడిగా
ఉంది. అదేంటో చూద్దామని మాస్టారు కూడా
వెళ్ళారు. ఒక గదిలో మంచం మీద చిన్న పిల్లాడు
పడుకుని ఉన్నాడు. చుట్టూ జనం ఉన్నారు.

విషయం ఏంటని అడిగారు మాస్టారు.

అందులో ఒకరు "బాబుకి హఠాత్తుగా
గుండెలో ఏదో ప్రాబ్లమ్ వచ్చింది. వెంటనే ఆపరే
షన్ చేయాలి. యభైవేలు కావాలి. అవి లేక ఆ తల్లి
దండ్రులు లబోదిబోమంటున్నారు. వాళ్ళదగ్గర
ముప్ఫైవేలున్నాయి. ఇరవే వేలు కావాలి" అని
చెప్పారు.

మాస్టారుకి పరిస్థితి అర్థమైంది. వెంటనే డాక్టర్
దగ్గరకెళ్ళి ఆ డబ్బు సర్దుతాను ఆపరేషన్ చెయ్యం
డన్నారు. వెంటనే డాక్టర్లు ఆపరేషన్ చేసి బాబుని
కాపాడారు.

మర్నాడు డాక్టర్ సమక్షంలో సూర్యం అతని
భార్య సుగుణ మాస్టారి పాదాలపైన పడి "ఏదారీ
లేని నన్ను చేరదీసి బ్రతుకుతెరువు చూపించారు.
కష్టంలో ఉన్న మిమ్మల్ని నేను ఆదుకోకపోయినా
నా కొడుక్కి ప్రాణం పోశారు. ఎన్ని జన్మలెత్తినా మీ
రుణం తీర్చుకోలేను మాస్టారూ!" అని భోరున
ఏడ్చాడు సూర్యం.

అతన్ని ఓదార్చి "ఇందులో రుణాలు-బంధాలు
అంటూ ఏమీ లేవు. సాటి మనిషికి సాయపడడం
మానవధర్మం అంతే. హాస్పిటల్లో నన్ను చూడ్డా
నికి వచ్చినప్పుడు నీ భార్య నీతో చెప్పిన మాటలు
విన్నాను. ఆమె చెప్పిందే నిజం. నేను రేపో మాపో
రాలిపోవడానికి సిద్ధంగా ఉన్న పండుటాకుని.
ఇప్పుడే తొడిగిన చిగురుటాకు ఈ పసివాడు.
అందుకే అదే ధర్మం" అన్నారు మాస్టారు.

అంతలో డాక్టర్ "మాస్టారూ! సొంతలాభం
కొంతమాని సాటివారికి సాయపడమన్నారు. కానీ
మీరు అంతా వదులుకుని ప్రాణత్యాగానికి సిద్ధప
డ్డారు. అందుకే మా స్వంత ఖర్చుతో మీకు ఆపరే
షన్ చేయాలని నిర్ణయించుకున్నాం. మా కోరిక
కాదనకండి" అన్నారు.

అంతా ఆనందంతో డాక్టర్ని అభినందించారు.

★